# దేవుడు ఒక దుష్టనగరపు గోడలు కూలిపోయేలా చేశాడు

**ప్రార్థన :** "ప్రభువా, పిల్లలు నిన్ను ప్రేమించినందును బట్టి నీకు లోబడడానికి సహాయం చేయి."

పిల్లల అవసరాలు మరియు వయసులకు తగిన కార్యక్రమాలను క్రింది వాటి నుండి ఎన్నుకొండి.



ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ ఎరికో గోడలను గూర్చిన కథ చెప్పాలి లేదా చదివి వినిపించాలి. (యెహోషువా 6:1-20)

- దైవభక్తిగల నాయకుడైన యెహోషువా తన ప్రజలను దేవునికి విధేయులుగా ఉండేట్టుగా నడిపించాడు.
- యుద్ధంలో విజయం పొందడానికి దేవుడు తనశక్తినీ మరియు ఇశ్రాయేలీయుల విధేయతను ఎలా ఉపయోగించుకొన్నాడో కనుక్కోండి.

కథ చెప్పిన తర్వాత ఈ ప్రశ్నలడగండి ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది.

- యెరికోను ఓడించి స్వాధీనపర్చుకోవడానికి దేవుడు ఎవరిని ఆదేశించాడు? *(యెహోషువా 6:2 చదవండి)*
- ఆరు రోజులపాటు ప్రతిరోజు ఏం చేయాలని దేవుడు ఇశ్రాయేలీయులకు చెప్పాడు? *(3వ వచనం)*
- ఏడవ రోజున ప్రజలు ఏం చేయాలని దేవుడు ఆజ్ఞాపించాడు? *(4-5 వచనాలు)*
- ప్రజలు దేవునికి లోబడ్డప్పుడు యెరికో గోడలకు ఏం జరిగింది. *(20వ వచనం)*
- యెహోషువా ఒక మంచి నాయకుడని నిరూపించినదేది? *(అతడు దేవుని ఆజ్ఞలకు జాగ్రత్తగా లోబడ్డాడు)*

యెరికో గోడలను గూర్చిన కథను **నాటికగా ప్రదర్శించండి.** ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో మాట్లాడి ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.

- పిల్లలతో కలిసి నాటిక సిద్ధపర్చడంలో కొంత సమయం గడపండి. పెద్దపిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.
- కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు.
- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు క్రింది పాత్రలు ధరించాలి.

**కథకుడు :** కథను సమీక్షించి, పిల్లలు ఎప్పుడు ఏం చెప్పాలో ఏం చేయాలో జ్ఞాపకం చేయాలి.

**దేవుని స్వరం**

**యెహోషువా**

**చిన్న పిల్లలు** క్రింది పాత్రలు ధరించాలి.

**యాజకులు :** ఒక పెద్ద పెట్టెను నిబంధన మందసంలాగా మోసుకొని నడవాలి. కాగితాలను మడిచి బూరలలాగ ఉపయోగించాలి.

**ఇశ్రాయేలీయులు :** గోడల చుట్టూ తిరగాలి.

**యెరికో ప్రజలు :** మొదట ఇశ్రాయేలీయులను చూసి ఎగతాళిగా నవ్వాలి. ఆ తర్వాత గోడలు కూలిపోయినప్పుడు భయంతో పారిపోవాలి.

**కథకుడు :** యెహోషువా 6:1-14 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత దేవుడు యెహోషువాతో ఏమంటున్నాడో వినండి అనాలి.

**దేవుని స్వరం :** యెహోషువా! ఏడు రోజులపాటు ప్రతిరోజు యెరికో చుట్టూ తిరగమని ప్రజలకు ఆజ్ఞాపించు. నీ ముందు నిబంధన మందసం నడవాలి. ఏడవ రోజు బూరలనూదండి, అప్పుడు ఆ నగరం యొక్క గోడలు కూలిపోతాయి.

**యెహోషువా :** దేవుని ఆజ్ఞను తిరిగి ఇశ్రాయేలీయులకు చెప్పాలి.

**యాజకులు :** నిబంధన మందసం మోస్తూ యెరికో నగరం చుట్టూ నడుస్తారు.

**ఇశ్రాయేలీయులు :** యాజకుల వెనుక నడుస్తారు.

**యెరికో ప్రజలు :** "గుండ్రంగా తిరగండి" "లేకపోతే మీరెన్నడూ లోపలికి రాలేరు" వంటి మాటలతో ఎగతాళి చేయాలి.

**కథకుడు :** యెహోషువా 6:15-20 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. తర్వాత యెహోషువా ప్రజలతో ఏమంటున్నాడో వినండి అనాలి.

**యెహోషువా :** మీకు బూర శబ్దం వినిపించినప్పుడు గట్టిగా కేకలు వేయండి యెరికో గోడలు కూలిపోతాయి. అప్పుడు నేరుగా నగరంలోకి ప్రవేశించండి.

**యాజకులు మరియు ఇశ్రాయేలు ప్రజలు :** ఒక రాళ్ళకుప్ప చుట్టూ ఏడుసార్లు తిరుగుతారు. ప్రతిసారి ఒకటి, రెండు అంటూ గట్టిగా లెక్కించాలి. ఏడవసారి బూరలనూదాలి. గట్టిగా అరుస్తూ రాళ్ళను పడద్రాయాలి.

**యెరికో ప్రజలు :** పరుగెత్తుతూ "ఇశ్రాయేలు దేవుడు మన పట్టణం యొక్క గోడలు కూలద్రోశాడు" అంటూ గట్టిగా అరవాలి.

పిల్లలు యెరికో గోడలు కూలుతున్న పటం గీయాలి లేదా ఒక రాళ్ళ కుప్ప **పటం గీయవచ్చు.**

- పిల్లలు తాము గీసిన పటాలను ఆరాధన సమయంలో పెద్దలకు మరియు ఇంటి దగ్గర తమ తల్లిదండ్రులకు చూపించాలి.
- సాతాను తమ చుట్టూ నిర్మించే దుష్టత్వపు గోడలను కూలద్రోయడానికి దేవుడు తనశక్తినీ మరియు మన విధేయతను ఏ విధంగా ఉపయోగిస్తాడో ఈ నాటిక వివరిస్తుందని పిల్లలు చెప్పాలి.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దలనడగవచ్చు.

**అభ్యాసం :** ఏడవ రోజు యెరికో గోడలు ఎలా కూలిపోయాయో చూపించండి.

- చిన్నచిన్న రాళ్ళతో లేదా తేలికైన కర్రముక్కలతో ఒక గోడను తయారు చేయండి.
- గోడ చుట్టూ ఎలా తిరగాలో ఒక పెద్ద బిడ్డ మిగిలిన వారికి చూపించాలి.
- ఏడు సార్లు తిరిగిన తర్వాత బూరలూదినట్టుగా నటిస్తూ గట్టిగా అరవాలి. తర్వాత గోడలను కూలద్రోయాలి.
- ఆ రాళ్ళ క్రింద చాక్లెట్‌లనో లేదా చిన్న చిన్న బహుమతులనో పిల్లల కొరకు దాచి ఉంచవచ్చు.

**చర్చించండి :** తన శక్తి ద్వారా గొప్ప కార్యలు చేయడంలో దేవుడు మన విధేయతను ఎలా ఉపయోగించుకొంటాడో చూపించే ఇతర ఉదాహరణలను చర్చించండి (పిల్లలు లేదా పెద్దలు ఉదాహరణలివ్వవచ్చు)

**కవిత :** నలుగురు పిల్లలు సామెతలు 3:5, 6, 11 మరియు 12 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం కంఠతా చెప్పాలి.

**కంఠత వాక్యం :** యోహాను 14:23.

పెద్ద పిల్లలు ఈ వారపు అంశాన్ని గూర్చి కవితలు, పాటలు లేదా నాటికలు వ్రాయవచ్చు.

**ప్రార్థన :** "ప్రభువా మేము నిన్ను ప్రేమిస్తున్నాం. అందుకే మేమేం చేయాలని నీవు కోరుతున్నావో తెలుసుకోవాలనుకొంటున్నాం. మా హృదయపూర్వకంగా నీకు లోబడాలని అనుకొంటున్నాం. మా నాయకులను ఆశీర్వదించండి. ప్రతిదినం మేము నీ వాక్యం మరింతగా అర్థం చేసుకొని దానికి లోబడడానికి సహాయం చేయి".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net